


# పాఠశాలల్లో సందడి..


రఘునాథపాలెం: కోయచలకలో విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నూతన విద్యా సంవత్సరం బుధవారం నాడు ప్రారంభమైంది. పాఠశాలలన్నీ పునఃప్రారంభ మయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చిన విద్యార్థులకు గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధుల ద్వారా ఆయా పాఠశాలల హెచ్ఎంలు యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను అందించారు. గ్రామాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ప్రభుత్వ బడుల్లో విద్యతోపాటు ఉచితంగా దుస్తులు, పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రాగి జావ లాంటివి అందిస్తున్నారని చెబుతూ ప్రదర్శనలు నిర్వహించారు.

-సాక్షి నెట్‌వర్క్


రాగి జావ పోస్తున్న దృశ్యం


అడ్మిషన్ తీసుకుంటున్న టీచర్లు


తిరుమలాయపాలెం: జల్లెపల్లి పాఠశాలలో నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ శేషాద్రి, ఎంపీపీ మంగీలాల్


కూసుమంచి: పెరికసింగారం పాఠశాలలో కట్టిన మామిడి తోరణాలు


నేలకొండపల్లి: పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ వాసవి


కామేపల్లి: పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్ఎం శ్రీనివాసరావు

# పనుల్లో పురోగతి ఉండాలి..

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మున్నేరు రిటైనింగ్ వాల్ పనుల పరిశీలన

ఖమ్మంమయూరిసెంటర్: ఇప్పటికే నాలుగు నెలల ఆలస్యమైందని, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడాలని, పనుల్లో పురోగతి లేకపోయినా, నాణ్యత లోపించినా చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన దానవాయిగూడెం వద్ద మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి మాట్లాడారు. దశాబ్దాల నుంచి ఖమ్మం, పాలేరు నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముంపు సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, ఇరిగేషన్ సీఈ విద్యాసాగర్, ఆర్డీఓ జి.గణేశ్, క్లైం వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

### గత ప్రభుత్వ విధానాలతోనే..

ఖమ్మంరూరల్: గత ప్రభుత్వ విధానాలతోనే విద్యార్థులు ప్రైవేట్ బాట పట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం అత్యధికంగా నిధులు కేటాయిస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంత్రి యూనిఫాం అందించారు. అనంతరం కామంచికల్, పాటివారిగూడెం, దారేడు, జాన్‌బాద్‌తండా, రామన్నపేట, దానవాయిగూడెంలలో మంత్రి పర్యటించారు. కార్యక్రమంలో బాలసాని లక్ష్మీనారాయణ, డీఈఓ సన్యాసయ్య, ఆర్డీఓ గణేశ్, ప్రత్యేక అధికారి శ్రీరామ్, హెచ్ఎం కృష్ణవేణి పాల్గొన్నారు.


ఖమ్మంరూరల్: యూనిఫాం అందిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బాలసాని లక్ష్మీనారాయణ

### రామసహాయం పద్మమ్మకు నివాళి

కూసుమంచి: మండలంలోని పోచారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి తల్లి పద్మమ్మ ఇటీవల మృతిచెందగా బుధవారం నిర్వహించిన సంతాప సభలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

# తొందరపడి విత్తనాలు వేయొద్దు

కామేపల్లి: రైతులు తొందరపడి పంట పొలాల్లో విత్తనాలు వేయొద్దని ఖమ్మం డివిజన్ ఏడీఏ అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని కామేపల్లి, మద్దులపల్లి, ముచ్చర్ల, సాతానిగూడెం గ్రామాల్లోని విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పూర్తి స్థాయిలో వర్షాలు కురిసిన తర్వాత భూమిలో ఉన్న వేడి చల్లారిన తర్వాతనే విత్తనాలు విత్తుకోవాలని, ఆడపా దడపా కురిసే వర్షాలకు విత్తనాలు వేస్తే మొలకెత్తవని, విత్తన దుకాణదారులు కొన్ని రకాల విత్తనాల విషయంలో కృత్రిమ కొరత సృష్టించడం, అధిక దిగుబడి ఇస్తాయని మాయ మాటలు చెప్పి వాటిని అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని రకాల విత్తనాలు సమాన దిగుబడి ఇస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఓ భూక్యా తారాదేవి, ఏఈఓ జగదీశ్వర్, డీలర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# రవాణాశాఖ అధికారుల స్పెషల్ డ్రైవ్

ఖమ్మంక్రైం: ప్రైవేట్ పాఠశాలలు బుధవారం నుంచి ప్రారంభం కావటంతో రవాణాశాఖాధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ప్రతి స్కూల్ బస్సును పరిశీలించారు. ఫిట్‌నెస్ లేకుండా తిరిగే బస్సులను గుర్తించి కేసులు నమోదు చేస్తామని, జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్రతి స్కూల్ బస్సుకు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలని, నిత్యం స్పెషల్ డ్రైవ్ ఉంటుందని చెప్పారు. కాగా, తనిఖీల్లో భాగంగా ఏడాది నుంచి రవాణాశాఖకు ట్యాక్స్ కట్టకుండా తిరుగుతున్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సును రవాణాశాఖాధికారులు గుర్తించారు. కార్యక్రమంలో ఎంవీఐ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# వాట్సప్‌తో రెండు వర్గాల మధ్య చిచ్చు

నేలకొండపల్లి: సోషల్ మీడియా పోస్టులు రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టాయి. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని పైనంపల్లిలో ఓ వాట్సాప్ గ్రూపులో రెండు సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులున్నారు. కాగా, ఆ గ్రూపులో దళితులు ఏదైనా పోస్టు పెడితే తొలగిస్తున్నారు. వారిని ఏకంగా గ్రూపు నుంచి తొలిగిస్తున్నారు. కొంతకాలంగా ఇరువర్గాల మధ్య వివాదం జరుగుతోంది. బుధవారం గ్రామంలో దళిత సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, తమ పట్ల ఓ సామాజిక వర్గం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు. వారి ఇళ్లలో ఏ కార్యక్రమం జరిగినా తాము చేసే పనులు నిలిపివేస్తామని, అందుకు విరుద్ధంగా ఎవరైనా వెళ్లితే సంఘం చర్యలు తీసుకుంటుందని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఇది గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. కుక్కల నరసింహారావు, కుక్కల ఫ్రాన్సిస్, కె.చంద్రయ్య, గురుమూర్తి, కోటయ్య, ఇస్సాక్, కనకారావు, వెంకటేశ్వర్లు, కె.నరేశ్, దావీద్, కె.పుల్లయ్య, సిద్దెల గురునాథం పాల్గొన్నారు.

# సదస్సును జయప్రదం చేయండి

ఖమ్మంమామిళ్లగూడెం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 15న 'నేటి రిజర్వేషన్లు, ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లు' అనే అంశంపై నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని ఐక్య వేదిక చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు, కన్వీనర్ షేక్ నజీమా కోరారు. ఖమ్మంలో ఐఎంఏ హాల్లో ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. అనంతరం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జంగిపల్లి రవి, భద్రూనాయక్, రవీందర్ నాయక్, ఉపేంద్రబాయి, ఝాన్సీ, శ్రీనివాసచారి, జగదీశ్, వీరన్న, శ్రీనివాస్‌నాయక్, రమేశ్, రాంబాబు, నాగమణి, జయ, లలిత, జ్యోతి, చందు, కల్పన పాల్గొన్నారు.

### నిరుద్యోగుల ధర్నా

ఖమ్మంగాంధీచౌక్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం రహదారిపై ఆందోళన చేశారు. తాగునీరు, టాయిలెట్లు, కూర్చొని చదువుకునేందుకు అవసరమైన కుర్చీలు సమకూర్చాలని, గ్రంథాలయ నిర్వాహకులకు, ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో త్రిపాఠి, కొండలు, బాబూరావు, శ్రీనివాసరెడ్డి, వెంకట్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### విద్యతోనే విలువైన జీవితం

ఖమ్మంలీగల్: మానవ జీవితానికి అసలైన విలువ విద్యతోనే సాధ్యమవుతుందని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.హనుమంతరావు అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో మామిళ్లగూడెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కైలాష్ సత్యార్థి ఫౌండేషన్ సమన్వయకర్త కె.శ్రీనివాస్, హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మట్టి తరలిస్తున్న టిప్పర్లు సీజ్

ఖమ్మంఅర్బన్: నగరంలోని పుట్టకోట చెరువు నుంచి మట్టి తరలిస్తున్న మూడు టిప్పర్లను బుధవారం ఇరిగేషన్ అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఇరిగేషన్ ఏఈ రాజేశ్వరరావు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ ఆదేశాల మేరకు దాడి చేసి టిప్పర్లను ఖమ్మంఅర్బన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

### ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

కూసుమంచి: మండలంలోని పెరికసింగారం సాగర్ కాలువ వంతెన సమీపంలో బుధవారం టీవీఎస్ మోపెడ్, ఆటో ఢీకొన్న ఘటనలో మోపెడ్‌పై వెళ్తున్న తుమ్మలతండావాసి తేజావత్ గాంధీకి తీవ్ర గాయాలయ్యాయి. కాలు ఎముక విరిగి కొద్దిదూరంలో పడిపోయింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స చేసి ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

### ఎస్‌బీఐ బ్రాంచ్ ఏర్పాటు చేయాలి

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో ఎస్‌బీఐ శాఖను ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు బుధవారం లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. మండడి ఇజ్రాయిల్, అంబేడ్కర్, చుంచు వెంకటేశ్వర్లు, పులుగుజ్జు వెంకటేశ్వర్లు, గోళ్ల రేణుక, భూక్యా శాంత, కరుణ పాల్గొన్నారు.